క్లుప్తంగా

సంఘాలు అభివృద్ధి సాధించాలి

కల్లూరు రూరల్: ప్రభుత్వ పథకాలతో స్వయం సహాయక సంఘాలతో పాటు గ్రామ సంఘాలు అభివృద్ధి సాధించాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డి.దర్గయ్య కోరారు. బుధవారం కల్లూరు ఉషోదయ మండల మహిళా సమైఖ్య, పెనుబల్లి, కల్లూరు మండలాల శ్రీనిధి రికవరీతో పాటు రూరల్ అవుటెట్లు గురించి రివ్యూ చేశారు. శ్రీనిధి ఆర్ఎం రవీంద్రనాయక్ రికవరీ గురించి రివ్యూ చేశారు. ఏపీఎంలు నాగపుల్లారావు, ఎం.వెంకట రామారావు, సీసీలు శ్రీనిధి మేనేజర్లు, గ్రామదీపికలు పాల్గొన్నారు.

30 పడకల ఆస్పత్రిగా మార్చాలి

కారేపల్లి: కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చాలని సీపీఎం వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి నరేందర్‌లు అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌కు వినతిపత్రం అందించారు. 30 పడకల ఆస్పత్రితో పాటుగా ఒక మహిళా వైద్యురాలు, పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రయ్య, సూర్యనారాయణ, సక్కుబాయి, లక్ష్మి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కారేపల్లి: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవరుతాయని ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. మండలంలోని ఉసిరికాలయలపల్లి ఆశ్రమ పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన బాలబాలికలకు ఎస్సై, ప్రధానోపాధ్యాయుడు నామానాయక్, పవన్‌కుమార్‌ల చేతుల మీదుగ బహుమతులు అందించారు.

అన్ని రంగాల్లో రాణించాలి

చింతకాని: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని సూచించారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్యాంసన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

వైరారూరల్: మండలంలోని గన్నవరం జెడ్పీహెచ్‌ఎస్‌లోని 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం సత్యసాయి సేవా సమితి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఒక్క చదువులోనే కాకుండా ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కూరాకుల సైదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

కల్లూరు రూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహారావు అన్నారు. లేనిచో ఈ నెల 20 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ అశోక్ చక్రవర్తికి బుధవారం వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ.. పెంచిన వేతనాన్ని కూడా చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి అందించిన వారిలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు, నాయకులు దయాకర్‌రావు, నాగబాబు, నాగమ్మ, నాగమణి, మారెమ్మ, చిట్టెమ్మ, పిచ్చయ్య, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న బాణాల శంకరాచారి

మధిరరూరల్: అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి తెలిపారు. బుధవారం మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ ప్రసాద్, చంద్రావతి, అర్చకులు హరి, రవి శాస్త్రి పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం

తల్లాడ: ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరీ సభను విజయవంతం చేయాలని ఖమ్మంలో నిర్వహించిన సమావేశానికి బుధవారం తల్లాడ మండల నాయకులు తరలి వెళ్లారు. కాంగ్రెస్ తల్లాడ పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి, రామారావు ఆధ్వర్యంలో వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు. కార్యక్రమంలో మల్లిఖార్జున్‌రావు, కృష్ణయ్య, జోసఫ్, రమణ, నరసింహారావు పాల్గొన్నారు.

పూర్తయ్యేనా !?

- అసంపూర్తిగా గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలు
- అద్దె భవనాల్లో సాగిస్తున్న పాలన
- ఇబ్బంది పడుతున్న ప్రజలు



మత్కేపల్లిలో అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనం



పాత పాఠశాల భవనంలో పాలన సాగిస్తున్న పాలకవర్గ సభ్యులు

చింతకాని: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద మండలంలోని పలు గ్రామాల్లో లక్షలు వెచ్చించి చేపట్టిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలు ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియటం లేదు. పంచాయతీ భవన నిర్మాణాలకు నిధుల సరిపడక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీలకు భవనాలు సక్రమంగా లేకపోవటంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఒక్కో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.16 లక్షలు మంజూరు చేశారు. మంజూరైన నిధులతో ఏడున్నరేళ్ల క్రితం నూతన భవన నిర్మాణాలను చేపట్టిన కాంట్రాక్టర్లు నిధులు సరిపడక నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపేశారు.

అసంపూర్తిగానే..

చింతకాని మండలంలోని నేరడ, పాతర్లపాడు గ్రామాల్లో నిర్మిస్తున్న భవనాలకు విద్యుత్, టాయిలెట్లు, డోర్లు, పెయింటింగ్ వంటి పనులు మిగిలిపోగా.. మత్కేపల్లి గ్రామంలో స్లాబ్ వరకు మాత్రమే నిర్మించారు. ఇక్కడ నిర్మించిన భవనం పశువులకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అసంపూర్తిగా ఉండడంతో గ్రామ ప్రజలు ఇదివరకే కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు.

పలుచోట్ల ప్రారంభించని భవన నిర్మాణాలు..

మండలంలో నూతనంగా ఏర్పాటైన తిరుమలాపురం, రాఘవాపురం, గాంధీనగర్‌కాలనీ, నాగులవంచ రేల్వేకాలనీ, రేపల్లెవాడ, నర్సింహాపురం గ్రామ పంచాయతీల్లో తిరుమలాపురం, గాంధీనగర్‌కాలనీ, రేపల్లెవాడ, నర్సింహాపురం గ్రామ పంచాయతీలకు మాత్రమే నూతన భవన నిర్మాణాలకు ఒక్కో పంచాయతీకి రూ. 20 లక్షల నిధులను మంజూరు చేశారు. వీటిలో తిరుమలాపురం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని మాత్రమే స్లాబ్ లెవల్ వరకు నిర్మించారు. గాంధీనగర్‌కాలనీ, తిరుమలాపురం, రేపల్లెవాడ, నర్సింహాపురం గ్రామ పంచాయతీల్లో నూతన భవన నిర్మాణ పనులను ఇంకా ప్రారంభించనేలేదు.

అద్దె భవనాల్లోనే పాలన.

సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీల్లో పాలకులు ప్రస్తుతం అద్దె భవనాల్లో పాలన సాగిస్తున్నారు. అద్దె భవనాలతో ఇబ్బందికరంగా ఉందని కొత్తగా ఏర్పాటైన మిగిలిన పంచాయతీలకు కూడా పూర్తి స్థాయిలో నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి అసంపూర్తి భవన నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చే విధంగా ఆలోచన చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పనులు పూర్తి చేస్తాం..



గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణాలకు ఈజీఎస్ నుంచి మంజూరైన నిధులతో పనులను చేపట్టడం జరిగింది. మిగిలిపోయిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలంటే ఒక్కో పంచాయతీ భవనానికి రూ.3 నుంచి 5 లక్షల నిధులు అవసరమవుతాయి. అసంపూర్తిగా ఉన్నటువంటి నిర్మాణ పనులకు గ్రామ పంచాయతీ నిధులను వెచ్చించి గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పూర్తి చేస్తాం.

– సీహెచ్.రాంబాబు, ఇన్‌చార్జ్ ఏఈ, చింతకాని

ఇబ్బందిగా ఉంది..



గ్రామ పంచాయతీలకు నూతనంగా నిర్మిస్తున్న భవనాలు పూర్తి కాకపోవటంతో అద్దె భవనాల్లో పాలన సాగించటం ఇబ్బందిగా ఉంది. గ్రామ పంచాయతీ పరిధిలో సమావేశాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించాలంటే అసౌకర్యంగా ఉంటుంది. గ్రామ పంచాయతీ పాలనను దృష్టిలో ఉంచుకుని అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

– తిరుపతి కొండల్‌రావు, సర్పంచ్, మత్కేపల్లి

బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

ఎర్రుపాలెం: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని తక్కెళ్లపాడులో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కమల్‌రాజ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మధిరలో గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. దేశానికి రోల్ మోడల్‌గా పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు మధిర సీటు గెలిపించి కానుకగా ఇచ్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డితో పాటు చావా రామకృష్ణ, చిత్తారు నాగేశ్వరరావు, వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, రామిశెట్టి సుజాత, మొగిలి అప్పారావు, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం



కల్లూరురూరల్: సంఘీభావం తెలుపుతున్న సీపీఎం నాయకులు

సత్తుపల్లి/కల్లూరురూరల్: అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. సత్తుపల్లి, కల్లూరు మండలాల్లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు సీపీఎం నేతలు మోరంపూడి పాండు, జాజిరి శ్రీను, జ్యోతి, కవిత, గాయం తిరుపతిరావు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లూరు చంద్రశేఖర్, ప్రజానాట్య మండలి కళాకారుడు కండే సత్యం, మిట్టపల్లి నాగమణి, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సింగు నర్సింహారావు, జనసేనా పార్టీ నేతలు బండి నరేష్, మిరియాల శివాజీ, బీఎస్‌పి సుదర్శన్, కొలికపోగు వెంకటేశ్వరరావు, కలపాల ఏసులు సమ్మెకు సంఘీభావం తెలిపారు.

వేతనాల పెంపుపై హర్షం



పెనుబల్లి: ప్రభుత్వ జీఓ కాపీ చూపిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

సత్తుపల్లి/పెనుబల్లి: తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు వేతనాల పెంపుపై ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో పాటుగా అంగన్‌వాడీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉద్యోగ విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంచడంతో పాటుగా.. ఆర్థిక సాయం కూడా అంగన్‌వాడీలకు రూ.లక్ష, ఆయాలకు రూ.50వేలుగా ప్రకటించారన్నారు. 50 ఏళ్ల వరకు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, 50 ఏళ్ల తరువాత రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, సర్వీస్‌లో ఉండి దురదృష్టవశాత్తు మరణిస్తే తక్షణ సాయం కింది అంగన్‌వాడీలకు రూ.20వేలు, హెల్పర్లకు రూ.10వేలు అందించేలా జీఓ జారీ చేయడంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో పీడీయూ ప్రధాన కార్యదర్శి కృష్ణకుమారి, భద్రకాళి, స్వరూప, సుజాత, పద్మ, రాజేశ్వరి, రజిని, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

గొడవలకు పాల్పడొద్దు..



బోనకల్: గోవిందాపురం (ఎల్) పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్/చింతకాని: రాబోయే ఎన్నికల్లో గ్రామస్తులు గొడవలకు పాల్పడొద్దని ఎస్సైలు సాయికుమార్, రాజేందర్, తహసీల్దార్లు పున్నం చందర్, రమేష్‌లు అన్నారు. బుధవారం బోనకల్‌మండలంలోని ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం, గోవిందాపురం (ఎల్) ఆళ్లపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలతో పాటుగా చింతకాని మండలంలోని నేరడ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రాల్లోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని, ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో గొడవలు జరిగిన గ్రామాలను గుర్తించి ముందస్తుగానే రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడడం జరుగుతుందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓలు శాస్త్రి, రవీంద్రప్రసాద్ సర్పంచ్‌లు గొర్రెముచ్చు ఈశ్వరమ్మ, బాబు, ఆర్‌ఐ లక్ష్మణ్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సీత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియామకం..



ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో మందపాటి హరీష్‌రెడ్డి

సత్తుపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పార్టీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. దానికి తగ్గట్టుగా పార్టీ అనుబంధ విభాగాలను ప్రకటించింది. అనుబంధ విభాగాల్లో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఐటీ విభాగం ముఖ్య కార్యదర్శిగా ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన మందపాటి హరీష్‌రెడ్డిని నియమిస్తూ మంగళవారం ఆ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

ఆటో కార్మికులకు అండగా ప్రభుత్వం



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న మదన్‌లాల్

వైరా: ఆటో కార్మికులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని బీఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. బుధవారం వైరాలోని మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో వనమా చిన్ని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైరాలోని ఆటో కార్మికులకు అండగా ఉంటానన్నారు. వైరా నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రవి, దుర్గా ప్రసాద్, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, ప్రేమ్, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేయాలి

వైరా: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులను అందజేయాలని ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా సివిల్ సప్లై అధికారి బానోత్ శ్యామ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల పెరుగుదల కారణంగా నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు విజయ, అమృతమ్మ, అంజలి, శ్రీలత, నాగమణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలు నిర్వహించాలి

ఎర్రుపాలెం: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని భీమవరం గ్రామంలో కామ్రేడ్ సామినేని రామారావు వర్ధంతికి హాజరైన ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. రామారావు స్తూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, నాయకులు కోటేశ్వరరావు, హనుమంతరావు, వెంకటేశ్వరరావు, శ్రీహరినారాయణ, తిరుపతిరావు, జానీ, వీరాంజనేయులు, నారాయణ, మోహన్ రావు, మహేష్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు త్వరితగతిన చేపట్టాలి



మాట్లాడుతున్న విజయ్

కొణిజర్ల: ఉపాధ్యాయ బదీలలు త్వరిత గతిన చేపట్టాలని టీపీటీఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆ సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పీవీఆర్‌కే ప్రసాద్, వెంకటేశ్వరరావు, ఖాసీమ్ పాషా, మండల అధ్యక్ష, కార్యదర్శులు చారి, శంకర్, చంద్ర శేఖర్, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ర్యాలీని జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈ నెల 15న మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో నిర్వహించే బీఆర్‌ఎస్ ర్యాలీని జయప్రదం చేయాలని దిశ కమిటీ సభ్యుడు బాదావత్ బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని జన్నారం గంగమ్మతల్లి గుడి నుంచి ఏన్కూరు మార్కెట్‌యార్డు వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ధరలు తగ్గించాలి

చింతకాని: నిత్యావసర వస్తువుల ధరలతో పాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. అధిక ధరలు, నిరుద్యోగ సమస్యను వ్యతిరేకిస్తూ సీపీఎం మండల నాయకులు తహసీల్ ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గిర్దావర్లు సత్యావతి, ఉషాలకు అందించారు. ఈ కార్యక్రమంలో జానికీరాములు, కృష్ణమూర్తి, వీరబాబు, ఉపేందర్, గోపయ్య, కోటేశ్వరరావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మరణానంతరం శరీర దానం



దాతలను అభినందిస్తున్న నాగేశ్వరరావు తదితరులు

మధిర: మండలంలోని ఇల్లూరు గ్రామానికి చెందిన దుగ్గినేని వెంకటేశ్వరరావు, ఝాన్సీ దంపతులు మరణానంతరం వారి పార్థివ శరీరాలను వైద్య కళాశాలకు దానం ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలంగాణ నేత్ర అవయవ, శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆ ఆదర్శ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. అంగీకార పత్రాలను తమకు అందజేశారని, వారి సేవా తత్పరతను, అభ్యుదయ భావాలను కొనియాడుతూ దాతలకు గుర్తింపు కార్డులను అందించారు. దాతలను అభినందించిన వారిలో సంఘ బాధ్యులు శ్రీకృష్ణ ప్రసాద్, వెంకటేశ్వరరావు, బాబ్జా, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, అరుణ తదితరులు ఉన్నారు.

సామూహిక సీమంతాలు

వైరారూరల్: మండలంలోని తాటిపూడి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్‌మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం రక్తహీనత, డయేరియా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ భట్టా పెద్దభద్రయ్య, ఉపసర్పంచ్ సత్యనందం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాలతి కుమారి, పంచాయతీ కార్యదర్శి వేణు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం



గుబ్బగుర్తిలో పాదయాత్ర చేస్తున్న విజయాబాయి, ఎంపీపీ మధు తదితరులు

కొణిజర్ల: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర సంక్షేమం సాధ్యమని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయాబాయి అన్నారు. బుధవారం కొణిజర్ల మండలం గుబ్బగుర్తిలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఆమె గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె గ్రామంలో ట్రాక్టర్ నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ క్రమంలోనే పలు సమస్యలను గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సొంత ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని ఆమె తెలిపారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ, పింఛన్ రూ.4,000, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలెండర్ రూ.500కే అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ నాయకులు రాయల పుల్లయ్య, పరికపల్లి శ్రీనివాసరావు, గుండ్ల కోటేశ్వరరావు, చల్లగుండ్ల సురేష్, కావూరి శ్రీను, సురభి వెంకటప్పయ్య, నరేంద్రనాయుడు, చెన్నారావు, మహ్మద్ హుస్సేన్, బి నరసింహారావు, సాంబ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



తల్లాడ: రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ముదిగొండ: రిలే దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీస్, ఎమ్మెస్పీ నాయకులు

పెనుబల్లి/ముదిగొండ/బోనకల్/తల్లాడ/సత్తుపల్లి రూరల్: ఈ నెల 18న జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. పెనుబల్లిలోని వీయంబంజర్ రింగ్ సెంటర్లో, ముదిగొండ, బోనకల్ మండలాల్లోని తహసీల్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు బుధవారం కొనసాగుతున్నాయి. అదే విదంగా తల్లాడ, సత్తుపల్లిరూరల్ మండలాల్లో కూడా రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీను, భాస్కర్‌రావు, నిమ్మకాయల నాగరాజు, కొలకపోవు వెంకటరావు మాదిగ, మందా అశోక్ మాదిగ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎమ్మెస్పీ నాయకులు పులిపాటి ప్రకాష్ మాదిగ, పుట్టకొండ మాదిగ, నిమ్మకాయ రాజు మాదిగ, పుట్ట తిరుపయ్య మాదిగ, జొన్నలగడ్డ రామయ్య మాదిగ, వడ్లమూడి ముత్తయ్య మాదిగ, బొడ్డు వెంకటేశ్వర్లు మాదిగ, ఈదయ్య మాదిగ, టీడీపీ మండలాధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, సాదినేని హనుమంతరావు, నల్లమోతు సత్యనారాయణ, ఆమ్‌ఆద్మీ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుల్లయ్య, అద్దంకి వెంకటేశ్వర్లు, కోట బలరాం, మాగంటి వెంకటేశ్వర్లు, శివ, ఆదూరి మైనర్‌బాబు, రాంబాబు, కృష్ణ, రవి, బాబు, గోళ్లమూడి శ్రీనివాసరావు, తాళ్ల అర్జున్, గొల్లమందల ముత్తారావు, నాగేశ్వరరావు, మారేష్, జొన్నలగడ్డ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి



భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు బుధవారం వైద్య సేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిజియోథెరపీ సేవలతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందన్నారు. పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు అవసరమైన పరికరాలను అందజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కృష్ణారావు, భూక్యా దస్లీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, భవిత కేంద్రం సంరక్షకురాలు లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

వితరణలు వెల్లువ..

విద్యార్థులకు పుస్తకాలు

వైరా: వైరా బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ నోట్ పుస్తకాలు, పెన్నులు వితరణ చేశారు. బుధవారం క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ చింతోజు నాగేశ్వరరావు విద్యార్థులకు పుస్తకాలతో పాటు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మోహన్‌రావు, క్లబ్ సభ్యులు రమేష్, చింతోజుసీత, హనుమాయమ్మ, ఉపాధ్యాయురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బి.సువర్ణకుమార్ దమ్మపేట మండలం చీపురుగూడెంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగే డివిజనల్ ఆటల పోటీలలో పాల్గొనే 40 మంది విద్యార్థులకు రూ.16వేలు విలువైన స్పోర్ట్స్ యూనిఫాం, రూ.5వేల విలువైన గేమ్స్ మెటీరియల్‌ను బుధవారం అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం భద్రమ్మ ఉపాధ్యాయుడు బి.సువర్ణకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు..

వైరారూరల్: మండలంలోని పుణ్యపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ.6 వేలు విలువ చేసే 60 భోజన ప్లేట్లు, గ్లాసులను దాతలు ఉంద్రూ శ్యాంబాబు, వరలక్ష్మీ దంపతుల సహకారంతో వితరణగా అందించారు. గ్రేట్ విజన్ క్లబ్ బాధ్యులు లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మీ, హెచ్‌ఎం సనత్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతారోహకుడికి..

పెనుబల్లి: వీయంబంజర్‌కు చెందిన పర్వతారోహకుడు బర్మావత్ మోతీ కుమార్‌కు మొద్దులగూడెం వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ రూ.18 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సంధ్యారాణి, అధ్యాపకులు రామకృష్ణ, చెన్నారావు, రమేష్, భూపతి, వీరభద్రరావు, మౌలాలి, నబీ, కల్యాణి, లయన్స్‌క్లబ్ డీసీ చైర్మన్ నరసింహారావు తదితరులు ఉన్నారు.